బఫర్ ముట్టుకోవద్దు



'నమస్తే' కథనంపై అధికారపక్ష నేతల్లో కలకలం

- హైడ్రా కమిషనర్‌కు మంత్రులు, ముఖ్యనేతల పిలుపు
- ఎఫ్‌టీఎల్ వరకే పరిమితం కావాలని అల్టిమేటం ..
- తమవీ కూల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తారని భయం

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): హైడ్రా పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న రాజకీయ హైడ్రామాపై శనివారం 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనం కాంగ్రెస్‌లో కలకలం సృష్టించింది. గండిపేట (ఉస్మాన్‌సాగర్), హిమాయత్‌సాగర్ చుట్టూ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కట్టుకున్న విలాసవంతమైన ఇండ్లు, ఫామ్‌హౌజ్‌లను ఆధారాలతో బయటపెట్టడంతో అధికారపక్ష నేతలు ఉలిక్కిపడ్డారు. 'నిబంధనలకు విరుద్ధంగా ఉంటే మా భవనాలనూ కూలగొట్టండి' అని గంభీర ప్రకటనలు చేసినవారు కూడా నాలుక కరుచుకున్నట్టు తెలిసింది. కొందరు మంత్రులు, ముఖ్యనేతలు శనివారం ప్రత్యేకంగా సమావేశమై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పిలిపించుకున్నట్టు సమాచారం. చెరువులు, నాలాల ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాల వరకు మాత్రమే పరిమితం కావాలని, బఫర్ జోన్‌ను ముట్టుకోవద్దని అల్టిమేటం జారీ చేసినట్టు తెలిసింది. బఫర్ జోన్ పరిధిలో అధికారపక్ష నేతల భవనాలు ఉన్నాయని, వాటిని కూల్చాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తాయని, అన్ని వర్గాల నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని చెప్పారట. 'మీ కూల్చివేతలతో మా ఇంటి కిందికే నీళ్లు వచ్చేలా ఉన్నాయి' అని వాపోయారని సమాచారం. మా ఇంటి దగ్గరికి మీరు వచ్చినా.. మేమే ఇల్లు ఖాళీ చేసినా అక్రమ నిర్మాణం అని ఒప్పుకున్నట్టు అవుతుందని, పరువు గంగలో కలుస్తుందని చెప్పుకొచ్చారట. ఎఫ్‌టీఎల్ వరకే పరిమితం అయితే ఇబ్బంది ఉండదని సూచించినట్టు సమాచారం. మంత్రుల విన్నపంపై సీపీ ఎలాంటి సమాధానం ఇవ్వలేదని తెలిసింది.

ఎఫ్‌టీఎల్.. లెక్క ఎలా తెలిసింది?

ఉస్మాన్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌ను తగ్గించిన విషయం బయటికి ఎలా పొక్కిందని మంత్రులు రుసరుసలాడినట్టు సమాచారం. ఎఫ్‌టీఎల్ 1970 అడుగులు అనే లెక్కతోనే 'మా భవనాలు ఉన్నా కూల్చేస్తాం' అని గంభీర ప్రకటనలు చేశారని చెప్తున్నారు. అసలు ఎఫ్‌టీఎల్ 1972 అడుగులు అని బయటికి రావడంతో పచ్చి వెలక్కాయ గొంతులో పడినట్టు అయ్యిందని సమాచారం. 1972 అడుగులు అనే విషయాన్ని ఎందుకు బయటపెట్టారని జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. 1972 అడుగుల ప్రకారం కొలిస్తే.. ఒక్క ఇటుక కాదు, మొత్తం భవనాలే ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉన్నదని చర్చించుకుంటున్నారట. ఈ అంశాలపై వివరణ కోరేందుకు జలమండలి అధికారులను ప్రయత్నించగా.. అధికారులు సమాధానం ఇవ్వకుండా 'ఇవన్నీ మీకెవరు ఇస్తున్నారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ 1792 అడుగుల గొడవ ఇప్పుడు ఎందుకు?, ఈ అంశంలో నోరు మెదపవద్దని మాకు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిళ్లు ఉన్నాయి.. అంటూ సమాధానం ఇచ్చారు.

వాళ్లే ఒప్పుకుంటారా.. వీళ్లు కూలగొడతారా?

ప్రతిపక్ష నేతల ఆస్తులను లక్ష్యంగా చేసుకొని హైడ్రాకు రూపకల్పన చేస్తే, అధికారపక్ష నేతల బండారం బయటపడిందని చెప్పుకుంటున్నారు. హైడ్రా బుల్డోజర్లు వాళ్ల ఇండ్లదాకా వెళ్తాయా? లేదా? అని ఆసక్తికర చర్చ జరుగుతున్నది. 'వాళ్లే ఖాళీ చేస్తే.. చెరువులను ఆక్రమించామని ఒప్పుకున్నట్టు అవుతుంది. హైడ్రా అధికారులు వెళ్లి కూల్చితే అక్రమ నిర్మాణాలని అధికారికంగా ప్రకటించినట్టు అవుతుంది. ఏం జరిగినా వాళ్లు కూడా దొంగలే అనే ముద్ర తప్పదు' అని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ మిగతావారివి కూల్చి, అధికార పక్ష నేతలవి ముట్టుకోకపోతే ప్రజల్లో తిరుగుబాటు మొదలవుతుందని అంటున్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రారంభించిన రాజకీయ డ్రామా భస్మాసుర హస్తంగా మారే అవకాశం ఉన్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

రేవంత్.. డైవర్షన్ పాలిట్రిక్స్!

రుణమాఫీ వైఫల్యం నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలు
మొదటి నుంచీ ముఖ్యమంత్రిది అదే తీరు
బియ్యం స్కాం వెలుగు చూడగానే ఫోన్ ట్యాపింగ్ లీక్‌లు
అమెరికా పర్యటన ఒప్పందాలపై విమర్శలు రావడంతో తెరపైకి తెలంగాణతల్లి, రాజీవ్‌గాంధీ విగ్రహాల వివాదం
రైతుల ఆగ్రహాన్ని కప్పిపుచ్చేందుకు కూల్చివేతల పర్వం

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రగతి, ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఒక పెద్ద అంశం తెరపైకి వచ్చి సర్కార్‌ను అతలాకుతలం చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగిపోవడం, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పరుష భాషను ప్రయోగించడం, లేదంటే దృష్టి మళ్లింపు చర్యలకు అవసరమైన ఆసక్తికరమైన అంశాన్ని ఎంపిక చేసుకోవడమే పాలనగా భావిస్తున్నారా? అంటే రాష్ట్రంలో జరుగుతున్న వరుస పరిణామాలు అవుననే అంటున్నాయి. అసంపూర్ణ రుణమాఫీపై రైతులు ఊరూరా రణగీతం ఆలపిస్తున్నారు. ఆ వాతావరణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా ఇతర అంశాలను ఉద్దేశపూర్వకంగానే తెరమీదికి తెస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. గత డిసెంబర్ 7న కాంగ్రెస్ సర్కార్ కొలువు దీరినప్పటి నుంచి తాజాగా శనివారం 'ఎన్' కన్వెషన్ కూల్చివేతల దాకా సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరే అందుకు సాక్ష్యంగా కనిపిస్తున్నది. రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై రైతుల నుంచి వ్యతిరేకత వస్తున్నది. వీటినుంచి తప్పించుకోవడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ దారులు వెదుక్కుంటున్నదని అందులో భాగంగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని బీఆర్ఎస్ ఆరోపిస్తున్నది. మరోవైపు రేవంత్‌రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టుల పట్ల సీఎం అనుచరుల హంగామా జాతీయ స్థాయిలో మార్మోగుతున్నది. ఈ వ్యతిరేకత నుంచి ఇప్పటికిప్పుడు తప్పించుకోవడానికి సీఎం ఎంచుకున్న మార్గమే సినీనటుడు నాగార్జునకు చెందిన 'ఎన్' కన్వేషన్‌ను కూల్చివేత అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

రుణ రణ జనగీతం

రుణమాఫీ విషయంలో రైతుల్లో ఆగ్రహం పెల్లుబికుతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ రైతులు నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా నిలబడుతున్నది. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల మద్యం రాబోతున్నదని, బియ్యం కొనుగోలు టెండర్లలో రూ.1,100 కోట్ల కుంభకోణం జరిగిందనే విషయం వెలుగులోకి రాగానే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ సర్కార్ హయాంలో ఫోన్‌ట్యాపింగ్ జరిగిందంటూ లీక్ లిచ్చి, మీడియాలో డెయిలీ సీరియళ్లను మించిన కథనాలు వండివార్చారు. మరోవైపు, సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం ఉద్దేశించిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీంతో తెలంగాణ మేధో సమాజం సీఎం వ్యవహరిస్తున్న తీరుపై రాహుల్‌గాంధీకి లేఖ రాసింది. అమెరికా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తన సోదరుడి సంస్థతో రూ.1,000 కోట్ల ఒప్పందం దుమారం రేపింది. వీటి నుంచి దృష్టిని మళ్లించేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారు.

ఒకటా.. రెండా.. అసెంబ్లీ సాక్షిగా అనేకం!

రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అసెంబ్లీ సాక్షిగా సర్కార్ వైఫల్యాలను ఎండగడితే, వాటిపై సమాధానం చెప్పాల్సిందిపోయి 'ఆ ఇద్దరు అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండే' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి తీరును రాజకీయ విశ్లేషకులు ఉదహరిస్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్తు కొనుగోళ్లపై చర్చ జరిగిన సందర్భంలో 'మోటర్లకు మీటర్లు పెడతామని కేసీఆర్ సర్కార్ సంతకాలు చేసింది' అంటూ సభలో సమాధానాలు చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేయడం, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలోనూ సభను తప్పుదారి పట్టించి విమర్శల పాలు కావడం, బీఆర్ఎస్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇవ్వడం తెలిసిందే. కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీ వేదికగా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదల అని లీకులు ఇచ్చింది. తీరా ఉద్యోగాల సంఖ్య లేకుండా ఇప్పటికే ప్రకటించిన పరీక్షల తేదీలను స్టేట్‌మెంట్ రూపంలో అసెంబ్లీలో వెల్లడించి ఉద్యోగార్థుల దృష్టిని దారిమళ్లించే ప్రయత్నం చేశారు. ఇక రుణమాఫీ జన నిరసన గీతం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు 'ఎన్' కన్వేషన్ కూల్చివేతను సీఎం తెరమీదికి తెచ్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

టేపులెందుకు దండగ.. ఉత్తర్వులే ఉండగ!

మొదటిపేజీ తరువాయి...

కదా! అని మీకు సందేహం కలుగుతుంది కదూ.. ఇక్కడే అసలు మతలబు దాగి ఉంది. జంట జలాశయాలకు సంబంధించి 2007 నాటి అత్యంత కీలకమైన నిబంధనలు ఉన్న అంతర్గత ఉత్తర్వులను జలమండలి అధికారులే తొక్కి పెడుతున్నారు. కొందరు 'ఇది మాకు తెల్వదే' అంటున్నారు. కానీ 'నమస్తే తెలంగాణ' చేతికి 2007లో జారీ చేసిన మెమో (మెమో నెంబర్ 261/ఐ1/2006, తేది: 16.07.2007) చిక్కింది. దీంతో ఇందులోని అసలు విషయం బయటికొచ్చింది. జంట జలాశయాల పరిరక్షణ కోసం ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు మాత్రమే కాదు నిషేధిత జోన్, ఆంక్షల జోన్ కూడా ఉన్నట్టు ఈ మెమో ద్వారా బయటపడింది. మరి, జలాశయాల పరిరక్షణకు కేవలం ఎఫ్‌టీఎల్‌ను మాత్రమే పర్యవేక్షిస్తామంటే అదెలా సమంజసం అవుతుంది? అన్ని జోన్లలో నిబంధనలు ఉండాలి కదా!

మేకపోతు గాంబీర్యం అందుకే!

ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చేస్తుండటం.. 2007 నాటి మెమోను జలమండలి అధికారులు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెడుతుండటంతో.. బఫర్, నిషేధిత, ఆంక్షల జోన్‌లో నిర్మాణాలు ఉన్న వాళ్లు ఎలాంటి భయంలేకుండా ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తున్నారు. మెమో ఎలాగూ బయటకు రాదన్న ధీమాతో 'కొత్త టేపులు కొనుగోలు చేసి తెచ్చుకోండి... కొలుచుకోండి' అంటూ మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే, గత కాంగ్రెస్ ప్రభుత్వమే రూపొందించిన 'అర కిలోమీటరు' నిబంధన అమలు మెమో వెలుగుచూడటంతో ఇక ఎలాంటి టేపులు ఇప్పుడు అవసరం లేదని తేలిపోయింది.

గత ప్రభుత్వాలు ఏమేం చేశాయి?

హైదరాబాద్ ఎగువన నగర శివారులోని హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల పరిరక్షణపై ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా కొత్తగా ఏర్పాటుచేసిన హైడ్రా ఇప్పటికే ఎఫ్‌టీఎల్ పరిధిలో తాము గుర్తించిన మేరకు కొన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. దీంతో ఇప్పుడు జలాశయాల చుట్టూ అసలు నిర్మాణాలు ఎంత పరిధిలో ఉండటం అక్రమం? ఏ పరిధి దాటిన తర్వాత ఎంత వరకు ఉండవచ్చు? అనేది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో జంట జలాశయాల పరిరక్షణకు ఉమ్మడి రాష్ట్రంలో గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అనేకసార్లు అధ్యయనాలు చేయించి ఎప్పటికప్పుడు కఠినమైన నిబంధనలు అమలులోకి తెచ్చాయి. ఈ మేరకు జీవోలు, మెమోలు కూడా జారీ అయ్యాయి.

1989లో చెక్‌డ్యాంల తొలగింపు

హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం ఇప్పుడంటే మంజీరా, కృష్ణా, గోదావరి జలాలు అందుబాటులో వచ్చాయి. అయితే, అప్పట్లో హైదరాబాదీల తాగునీటికి హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) జంట జలాశయాలే శరణ్యంగా ఉండేవి. ఈ క్రమంలో ఈ జలాశయాల్లో నీటి నిల్వలు ఎప్పుడూ నిండుగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ఈ జలాశయాలకు ఎగువ నుంచి వరద వచ్చేందుకు ఎగువ ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు కట్టకుండా 1989లో జీవో 50ని తీసుకొచ్చారు. అనధికారికంగా నిర్మించిన చెక్‌డ్యాంలను తొలగించాలనేది ఈ జీవో ముఖ్యోద్దేశం.

1994లో కాలుష్య నివారణకు జీవో

నగరీకరణ నేపథ్యంలో జంట జలాశయాల చుట్టూ నివాసాలు భారీగా పెరిగాయి. దీంతో జంట జలాశయాల నీరు కలుషితం కావడం మొదలైంది. ఈ క్రమంలో జలాశయాల్లోని నీటి వనరులు కలుషితం కావొద్దన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం అధ్యయనం కోసం 1993లో ఓ నిపుణుల కమిటీని నియమించింది. ఏడాదిపాటు సుదీర్ఘ అధ్యయనం చేసిన ఆ కమిటీ ప్రభుత్వానికి ఓ మధ్యంతర నివేదిక ఇచ్చింది. నివేదికలోని అంశాలను బట్టి అప్పటి సర్కారు 31.3.1994న జీవో 192ను జారీ చేసింది. జంట జలాశయాల ఎఫ్‌టీఎల్‌కు 10 కిలోమీటర్ల వ్యాసంలోని పరీవాహక ప్రాంతంలో ఎలాంటి కాలుష్యకారక పరిశ్రమలు, భారీ హోటళ్లు, నివాస కాలనీలతో పాటు కాలుష్యకారకాలైన కార్యకలాపాలు నిర్వహించకూడదని ఆ జీవోలో నిబంధనలను తీసుకొచ్చింది. ఏమైనా నిర్మాణాలు చేపట్టాలనుకుంటే కచ్చితంగా జలమండలి, పీసీబీ, డీటీసీపీ, హుడా, పరిశ్రమల శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) తీసుకోవాలని ఆ జీవోలో సూచించారు.

1996లో 84 గ్రామాలపై ఆంక్షలు

జలాశయాల్లో నీటి వనరులు కలుషితం కాకుండా ఉండేందుకు నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ, జంట జలాశయాల చుట్టూ ఉన్న గ్రామాల వల్ల నీటి వనరులు కలుషితం అవుతున్నాయి. దీని నివారణ చర్యల కోసం ప్రభుత్వం నిపుణుల కమిటీని మరో అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశించింది. 1995లో నిపుణుల కమిటీ ఇచ్చిన రెండో నివేదిక ప్రకారం, 8.3.1996న అప్పటి ప్రభుత్వం జీవో 111 ను జారీ చేసింది. పరీవాహక ప్రాంతాల నుంచి డౌన్‌స్ట్రీమ్‌లోకి వరద నీరు వచ్చే క్రమంలో కలుషితం కాకుండా ఉండేందుకు జంట జలాశయాల ఎఫ్‌టీఎల్ చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 84 గ్రామాల్లో నిర్మాణాలపై ప్రభుత్వం తీవ్ర ఆంక్షలు విధించింది. ఈ జీవో అమలు సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. ఇప్పటికీ ఈ అంశం కోర్టు పరిధిలోనే ఉన్నది.

2007లో కఠిన నిబంధనలు అమలు

గత ప్రభుత్వాలు అన్నిరకాల చర్యలు తీసుకున్నప్పటికీ జలాశయాల్లో నీరు కలుషితమవుతూనే ఉన్నది. జలాశయ పరీవాహక ప్రాంతాల్లో నిర్మాణాలు కూడా ఊపందుకొన్నాయి. దీంతో ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జలాశయాల ఉనికే ప్రశ్నార్థకం అవుతుందనుకొన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 29.11.2005న జీవో 952 ప్రకారం ఒక కమిటీని నియమించింది. జలమండలి, పీసీబీ, హుడా, పరిశ్రమల శాఖ అధికారులతో ఏర్పాటైన ఈ కమిటీ రెండేండ్లపాటు సుదీర్ఘ అధ్యయనం చేసింది. ఇదే సమయంలో పర్యావరణ పరిరక్షణ, పరిశోధన సంస్థ (ఈపీటీఆర్ఐ), ఎన్జీఆర్ఐ, ఐఐసీటీతో కూడా సర్కారు మరో అధ్యయనం చేయించింది. చివరకు ప్రభుత్వం నియమించిన ఈ కమిటీలు పలు కీలక సూచనలు చేశాయి. గత కమిటీలు చేసిన సూచనలతో పోలిస్తే ఈ నిబంధనలు మరింత కఠినంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటిని 2007లో మెమో ద్వారా అమలులోకి తీసుకొచ్చింది. ఇప్పుడు హైడ్రా, జలమండలి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ ఏవేవో రూల్స్ మాట్లాడుతున్నప్పటికీ.. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు ఇంతకంటే ఎన్నో రెట్లు కఠినంగా ఉన్నాయి.

2007 మెమోనే ప్రామాణికం.. అయితే??

ఇప్పటికీ జంట జలాశయాల పరిధుల్లో 2007 మెమో ప్రామాణికంగానే అనుమతులు ఇస్తున్నారు. కానీ జలమండలి అధికారులు ప్రస్తుతం ఈ నిబంధనల ప్రకారం నిర్మాణాలను గుర్తించి, హైడ్రాకు నివేదిక ఇవ్వడం లేదు. కేవలం ఎఫ్‌టీఎల్ పరిధిని.. అందునా కొన్ని నిర్మాణాలను మాత్రమే గుర్తించి, హైడ్రాకు నివేదించడం అనుమానాలకు తావిస్తున్నది.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No. 261/I1/2006 Dt: 16.07.2007.

2 And whereas, in 1993 Hyderabad Metro Water Supply & Sewerage Board constituted an Expert Committee to suggest ways and means to monitor the quality of water in the above two reservoirs. Based on the interim report of the Committee orders were issued in G.O.Ms.No. 192, dt: 31.03.1994 prohibiting the establishments of any polluting industries, major hotels, Residential colonies or other establishments that generate pollution in the catchment area within 10 km radius from Full Tank Level of above two lakes; permitting the development activities beyond 10 Km radius (within the catchment area) subject to No Objection Certificate from Hyderabad Metro Water Supply & Sewerage Board. Andhra Pradesh Pollution Control Board, Director of Town Planning, Hyderabad Urban Development Authority and Industries Department.

3 And whereas, in 1995, after detailed discussions and field visits the expert committee submitted second report, based on which orders were issued in G.O.Ms.No. 111, MA dt: 8.3.1996. The fundamental objective of this notification was to protect the above reservoirs by preventing upstream pollution and to certain extent downstream pollution and declare a zone as a prohibited zone. For this purpose 84 villages falling within 10 kms distance in the catchment area were notified as prohibited zone wherein polluting industries, major hotels, residential colonies or other establishments that generate pollution are prohibited and polluting industries are prohibited within 10 Km radius i.e., both on upstream and downstream side to prevent acidification of lakes (due to air pollution).

S.P.SINGH
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ చెరువుల ఎఫ్‌టీఎల్ నుంచి పది కి.మీ.ల వరకు నిషేధిత జోన్‌గా ప్రకటిస్తూ 1994, 1996ల్లో జారీ చేసిన జీవోలను వివరిస్తూ ప్రభుత్వం 16-07-2007న విడుదల చేసిన మెమో నెం. 261/I1/2006లో పేర్కొన్న అంశాలు

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No. 261/I1/2006 Dt: 16.07.2007.

7 Now, therefore, after careful consideration of the matter, Government with a view to prevent any possible direct pollution into the Osman Sagar / Himayat Sagar lakes proposes to issue following regulatory measures, which would be applicable to the downstream areas of above two Reservoirs:-

(i) No development will be allowed upto 500 m from the bund / Full Tank Level in the down stream and same shall be declared as prohibited zone.
(ii) Beyond 500 m and upto 1000 mts (one Km) in the downstream, only low rise residential development (ground + 2 floors) will be allowed.
(iii) Beyond 1000 mts distance in the down stream, all developments such as Residential, Commercial, IT Units, Hotels, Public and Semi Public developments will be allowed except 68 industries listed in Annexure-I of this Notification, subject to compliance of all other extant rules.
(iv) For protection of raw water channel from Osmansagar to Asifnagar no layout or building permission will be granted and while approving the layout along the above 100 feet distance shall be maintained.
(v) 30 Meter green belt will be earmarked all along the existing two surplus channels.
(vi) 30 Meter buffer zone will be maintained all along the reserve forest and the heritage structures.
(vii) As the proposal deals with the downstream areas only, the villages falling within 10 kms distance from the Full Tank Level band in the downstream are indicated in the Annexure-II of this notification.
(viii) Hyderabad Urban Development Authority will be designated as Nodal Agency to enforce the regulations; take action against the violators and develop green belt in the prohibited zone.
(ix) Hyderabad Metro Water Supply & Sewerage Board will (i) prepare a comprehensive integrated underground drainage system (ii) constitute a Special Watch and Ward Wing to monitor the water quality and to furnish the periodical reports to Nodal Agency for taking effective steps against the violators and for strict implementation of regulations.
(x) Other special measures proposed to be enforced, as recommended by the committee, are indicated in Annexure –III of this notification.

S.P.SINGH
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

2005లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ చేసిన సిఫారసుల మేరకు 16-07-2007న విడుదల చేసిన మెమో నెం. 261/I1/2006లో ప్రభుత్వం పేర్కొన్న నియంత్రణ చర్యలు

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No. 261/I1/2006 Dt: 16.07.2007.

5 And whereas , the Technical Committee constituted by the Government has submitted their report recommending that upto 500 m from the bund / Full Tank Level in the down stream may be declared as Prohibited Zone, beyond 500 mts and upto 1000 mts (1Km) only low rise residential development (ground + 2 floors) may be allowed and beyond 1 Km distance in the downstream all developments such as Residential, Commercial, IT Units, Hotels, Public and Semi Public may be permitted. The Environment Protection Training & Research Institute while agreeing with the recommendations of the Committee have recommended that except 68 listed industries, all other industries / activities could be permitted in the down stream areas of the above two reservoirs.

హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ చెరువుల ఎఫ్‌టీఎల్ నుంచి నిషేధిత జోన్‌ను 500 మీ.లోపు, 1,000 మీ.లోపు, 1,000 మీ.లకు వెలుపల అని విభాగిస్తూ 2005లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ చేసిన సిఫారసు

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No. 261/I1/2006 Dt: 16.07.2007.

4. In order to protect raw water channel from Osman Sagar to Asifnagar, no layout or building permission shall be granted by MCH / HUDA / Director of Town and Country Planning up to a maximum of 100 feet from the conduit site boundary. While approving layout plans for building permission with the above condition also it shall be ensured that the conduit, a minimum of 9 Meters wide road plus green belt to a maximum width of 100 feet shall be maintained to act as buffer on either side of conduit. The green belt which will be part of mandatory open space to be left out in the layout. Drainage pipelines must be laid parallel to the conduit and no sewage / sullage water discharges will be allowed from the layout towards the conduit.

5. The Government may take up a detailed drainage and sewerage plan for the entire area i.e., 10 km distance in the downstream of lakes. For augmenting the resources for this purpose, a special cess may be imposed while permitting any development activities in the downstream of the lakes.

S.P.SINGH
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

2005లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ సిఫారసు చేసిన ప్రత్యేక చర్యలు

2007 మెమోలో కఠిన నిబంధనలు ఇవి..

- పరీవాహక ప్రాంతం నుంచి దిగువకు (డౌన్‌స్ట్రీమ్) జంట జలాశయాల బండ్/ఎఫ్‌టీఎల్‌కు 500 మీటర్లు (అర కిలోమీటరు) వరకు ఉన్న పరిధి నిషేధిత జోన్‌గా పరిగణిస్తారు. ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు.
- పరీవాహక ప్రాంతం నుంచి దిగువకు (డౌన్‌స్ట్రీమ్) అర కిలోమీటరు నుంచి కిలోమీటరు వరకు కేవలం నివాసాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలి. అవి కూడా జీ+2 వరకు మాత్రమే పరిమితం కావాలి.
- గండిపేట నుంచి ఆసిఫ్‌నగర్ వరకు ఉన్న కాండ్యూట్‌కు రెండువైపులా వంద ఫీట్ల వరకు లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు ఇవ్వొద్దు.
- 30 మీటర్ల చొప్పున గ్రీన్ బెల్ట్, బఫర్‌జోన్ నిర్వహించాలి.
- హుడా నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. జలమండలి సమగ్ర మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు జలాశయాల్లో నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించాలి.

అర్థంలేని వివరణ

2007 మెమోపై 'నమస్తే తెలంగాణ' సంబంధిత జనరల్ మేనేజర్ డేవిడ్‌రాజును సంప్రదించగా.. మెమోలో బండ్ డౌన్‌స్ట్రీమ్ (దిగువ ప్రాంతం) అని ఉన్నదని, జలాశయాల బండ్ అంటే గేట్ల దిగువ భాగాన అని అర్థం వస్తుందని కొత్త అర్థం చెప్పారు. కానీ అదే మెమోలో బండ్‌తోపాటు ఎఫ్‌టీఎల్ అని కూడా ఉన్నదనే విషయాన్ని ఆయన విస్మరించారు. ఎఫ్‌టీఎల్‌కు దిగువ భాగం అంటే ఎఫ్‌టీఎల్ పరిధే అవుతుంది. ఇందులో కొత్తగా నిబంధనల అమలు ఏం అవసరం? సదరు అధికారి చెబుతున్నట్టు బండ్ దిగువ ప్రాంతమే అయితే మెమోలో ఎఫ్‌టీఎల్ దిగువ ప్రాంతం అని ఎందుకు పేర్కొంటారు? దీంతో పరీవాహక ప్రాంతం నుంచి జలాశయంలోకి వరద వచ్చే ప్రాంతాన్ని డౌన్‌స్ట్రీమ్‌గా పేర్కొన్నప్పటికీ జీఎం ఆ వాస్తవాన్ని పట్టించుకోలేదని అర్థమవుతున్నది. మరోవైపు జలాశయాల్లోకి వచ్చే వరద నీరు, జలాశయంలో ఉండే నీళ్లు కలుషితం కాకుండా ఉండేందుకే ప్రభుత్వం నియమించిన కమిటీ నిషేధిత జోన్‌ను సూచించింది. జీఎం చెబుతున్నట్టుగా బండ్ (గేట్లు బిగించిన ప్రాంతం) నుంచి దిగువ ప్రాంతంలో ఆంక్షలు అమలు చేస్తే ఎగువన ఉన్న జలాశయంలోని నీళ్లు ఎలా కలుషితం కాకుండా ఉంటాయి? బండ్ దిగువన వచ్చే నీళ్లు ఎలాగూ మూసీలోకి వెళ్తాయి. ఆ నీళ్లు కలుషితమైతే జంట జలాశయాల్లోని నిల్వలపై ఎలాంటి ప్రభావం ఉండదు కదా.

అనురాగ్, గాయత్రి విద్యా సంస్థలపై కేసు

- బఫర్‌జోన్‌లో భవనాలున్నాయని ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు
- అన్ని అనుమతులతోనే నిర్మాణాలు
- రాజకీయ కక్షలతోనే కేసులు
- చట్టపరిధిలో పోరాడుతాం
- అనురాగ్ విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ